రిపోర్టర్లు కావలెను

అత్యంత వేగవంతంగా.. ఎప్పటికప్పుడు.. అందరికంటే ముందుగా వార్తలు అందించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY 8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక



క్విక్ టుడే తెలుగు దినపత్రిక

అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు 8125972476 సంప్రదించండి

8125972476



| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 109 | సోమవారం | 12-01-2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 109 | Monday | 12-01-2026 | Price: ₹3/- | Pages: 8 |




# దాడులు చేసినోళ్లే.. మట్టిలో కలిసింద్రు

## వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ ఆలయం నిలబడింది

అణచివేతదారులు చరిత్ర పుటల్లోకే పరిమితం

నేటికీ మహాదేవుని ఆలయంపై ఎగురుతున్న జెండా

ప్రపంచానికి చాటిచెప్పిన భారత సామర్థ్యం

స్వాతంత్ర్యానంతరం ప్రాధాన్యం తగ్గించిన బానిస మనష్కులు

స్వాభిమాన్ పర్వ్ లో పాల్గొన్న ప్రధాని మోదీ

108 గుర్రాలతో శౌర్య యాత్ర ప్రదర్శన



**అహ్మదాబాద్, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):** సోమనాథ్ ఆలయంపై దాడిచేసినోళ్లే నేడు జాడలేకుండా పోయారని వెయ్యేళ్ల తర్వాత కూడా ఆలయం అలాగే నిలబడిందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆదివారం సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'మహమద్ గజనీ నుండి ఔరంగజేబు వరకు దాడులు చేశారు. కాని సోమనాథ్ పేరులో సోమ్ అంటే అమృతం అని వారు మర్చిపోయారు. కాబట్టి, దానిని నాశనం చేయడానికి ప్రయత్నించినప్పుడల్లా, సోమనాథ్ ఆలయం మళ్లీ లేచింది. మతపరమైన అణచివేతదారులు చరిత్ర పుటల్లోకి పరిమితం కాగా, సోమనాథ్ ఆలయం నేటికీ స్వాభిమానంతో అలాగే ఉంది. దాడి చేసిన వారు మట్టిలో కలిసిపోయారు' అని అన్నారు. వెయ్యేళ్ల క్రితం,

మిగతా 2లో

# ఆరంభం అదుర్స్

## న్యూజిలాండ్ తో తొలి మ్యాచ్‌లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయం



**వడోదర, జనవరి11:** ఈ ఏడాది విజయంతో టీమిండియా ఆరంభాన్ని ప్రారంభించింది. ఆదివారం న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను భారత్ ఘన విజయం సాధించింది. వడోదర వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 4 వికెట్ల తేడాతో

మిగతా 2లో

# నేడు నింగిలోకి 'అన్వేష'


పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌తో శ్రీహరికోట నుంచి ప్రయోగం

మరో 15 ఉపగ్రహాలను మోసు కెళ్లనున్న రాకెట్



**శ్రీహరికోట, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమైంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) రూపొందించిన 'అన్వేష' భూపరిశీలన ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి సోమవారం ఉదయం 10:17 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. 'అన్వేష' ఉపగ్రహం దేశ రక్షణ, వాతావరణ అధ్యయన రంగాల్లో అత్యంత కీలకం కానుంది. హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీతో పనిచేసే ఈ ఉపగ్రహం భూమి ఉపరితలాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించగలదు. దీని ద్వారా సరిహద్దుల వద్ద పర్యవేక్షణ, వ్యూహాత్మక నిఘా

మిగతా 2లో




# టోల్‌ప్లాజాల వద్ద రద్దీ

**హైదరాబాద్, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):** సంక్రాంతి పండుగ కోసం నగరవాసులు సొంతూళ్లకు బయలుదేరుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్-విజయవాడ రహదారిపై రద్దీ కొనసాగుతోంది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారుజాము నుంచే రద్దీ

మిగతా 2లో

# చలి చంపేస్తోంది


## రాష్ట్రంలో భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయి కొన్ని జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కు చేరడంతో ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో

మిగతా 2లో

# సిరియాలోని ఐసిస్ స్థావరాలపై అమెరికా దాడి



**సిరియా, జనవరి11:** సిరియాలో వేళ్లూనుకున్న ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ఉగ్రవాదులపై అమెరికా సైన్యం శనివారం మెరుపు దాడులు నిర్వహించింది. ఆదివారం అమెరికా తూర్పు తీర కాలమాన ప్రకారం మధ్యాహ్నం ఈ దాడులు చేసింది. సిరియా వ్యాప్తంగా ఐసిస్ నెట్‌వర్క్‌లను మట్టుబెట్టాలనే ఉద్దేశంతో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో


మిగతా 2లో



# నేనంటే భారత్‌కు వణుకు

లష్కరే తొయిబా డిప్యూటీ చీఫ్, పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సైఫుల్లా కసూరి

భారత్‌పై మరోసారి వివాదాస్పద వివాదాస్పద వ్యాఖ్యలు



# కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే అసలైన పోరు

తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

క్షేత్రస్థాయిలో బీజేపీకి ఎలాంటి బలం లేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


**హైదరాబాద్, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం కాబోదని, అసలైన పోటీ కాంగ్రెస్, బీఆర్ ఎస్ మధ్య ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అసలైన రాజకీయ పోరు

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 12 జనవరి 2026
quicktodaynews.com


తరువాయి పేజీ..

# దాడులు చేసినోళ్లే.. మట్టిలో కలిసింద్రు





ఇదే స్థలంలో ఎలాంటి వాతావరణం ఉండేదో చరిత్ర చదివితే తెలుస్తుంది. ఇక్కడ ఉన్న మీరు, వారి పూర్వీకులు, మా పూర్వీకులు తమ ప్రాణాలను పణంగా పెట్టారు. తమ విశ్వాసం కోసం, తమ నమ్మకం కోసం, మహాదేవుని కోసం వారు తమ సర్వస్వాన్ని త్యాగం చేశారు. వెయ్యేళ్ల క్రితం, ఆ దుర్మార్గులు తాము గెలిచామని అనుకున్నారు. కాని నేడు వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ మహాదేవుని ఆలయంపై ఎగురుతున్న జెండా భారతదేశం శక్తి, దాని సామర్థ్యం ఏమిటి అని మొత్తం ప్రపంచానికి చాటిచెప్పింది. సోమనాథ్ చరిత్ర విధ్వంసం, ఓటమి చరిత్ర కాదు. ఇది విజయం, పునర్నిర్మాణ చరిత్ర అని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశంలో సోమనాథ్ వంటి వేల సంవత్సరాల పురాతన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ ప్రదేశాలు మన సామర్థ్యం, ప్రతిఘటన, సంప్రదాయానికి పర్యాయపదంగా ఉన్నాయి. కాని దురదృష్టవశాత్తు, స్వాతంత్ర్యం తరువాత బానిస మనస్తత్వం కలిగిన ప్రజలు వాటిని విస్మరించడానికి ప్రయత్నించారు. ఆ చరిత్రను మరచిపోయేలా చేసేందుకు దేశంలో ఎన్నో కుట్రలు జరిగాయి' అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో ఉన్న పవిత్ర సోమనాథ్ ఆలయంలో జరిగిన శౌర్య యాత్రలో పాల్గొన్నారు. శతాబ్దాల క్రితం సోమనాథ్ ఆలయాన్ని రక్షించడానికి తమ ప్రాణాలను అర్పించిన వీర యోధులకు నివాళిగా ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా.. భారత సంప్రదాయంలో ధైర్యం, త్యాగం, బలిదానానికి చిహ్నంగా భావించే 108 గుర్రాల ప్రదర్శన చేశారు. ప్రధాని మోదీ శౌర్య యాత్రలో పాల్గొనగా ఆయన కాన్వాయ్ వెంట 108 గుర్రాలు రావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ దృశ్యం చరిత్ర పుటలలో నేటికీ సజీవంగా ఉంచింది. ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో కలిసి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఒక కిలోమీటర్ పొడవైన మార్గంలో వెళ్లారు. మార్గంలో ఇరువైపులా వేలాది మంది భక్తులు, స్థానికులు పుష్పగుచ్ఛాలు, పూలతో ప్రధాని మోదీని స్వాగతించారు.

## నేడు నింగిలోకి 'అన్వేష'

కార్యకలాపాలకు కీలక సమాచారం అందుతుంది. అంతేకాకుండా, వాతావరణ మార్పులను అధ్యయనం చేయడం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టి హెచ్చరికలు జారీ చేయడంలో ఇది సహాయపడనుంది. ఈ మిషన్‌లో 'అన్వేష' ప్రధాన ఉపగ్రహం కాగా, దీనితో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కూడా ఒకేసారి నింగిలోకి పంపుతున్నారు. వీటిలో 7 దేశీయ, 8 విదేశీ ఉపగ్రహాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ 'టేక్‌మీ2స్పేస్' రూపొందించిన ఉపగ్రహం కూడా వీటిలో ఉండటం విశేషం. పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ మిషన్. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## టోల్‌ప్లాజాల వద్ద రద్దీ

కొనసాగుతోంది. ఏపీ వైపు వెళ్లే వాహనాలు పెద్దఎత్తున వస్తున్నాయి. దీంతో ఎక్కువ



టోల్ బూత్‌లను తెరిచారు. కార్లు, ఇతర వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఏకంగా 70 వేల వాహనాలు ఏపీ వైపు వెళ్లినట్లు పంతంగి టోల్ ప్లాజా సిబ్బంది వెల్లడించారు. టోల్ ప్లాజా వద్ద వాహనాలకు ఫాస్టాగ్ స్కాన్ వేగంగా అయ్యేలా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్‌ప్లాజాల దగ్గర పెట్రోలింగ్ వెహికిల్, అంబులేన్స్, క్రేన్‌ను అందుబాటులో ఉంచారు. ఇక హైదరాబాద్ నుంచి వస్తున్న వాహనాలతో ఏపీలో నందిగామ వద్ద భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. అక్కడ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండటంతో వై జంక్షన్ వద్ద రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.

## చలి చంపేస్తోంది

అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీలుగా నమోదైంది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలుల ప్రభావంతోనే రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని కారణంగా రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే
## అసలైన పోరు



బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆదివారం ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ముఖ్య నేతలతో పురపాలక ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన గెలుపు కేవలం గాలివాటం మాత్రమేనని కొట్టిపారేశారు. ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్లే అది సాధ్యమైందని, క్షేత్రస్థాయిలో బీజేపీకి ఎలాంటి బలం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ సీనియర్ నేతలు ఘోరంగా ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. గడిచిన 24 నెలల కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యాలతో నిండిపోయిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను, హామీల వంచనను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కృష్ణా నది జలాల వాటా, ఇతర అంతర్రాష్ట్ర సమస్యల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ కూడా మౌనంగా ఉంటూ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ 24 నెలల అసమర్థ పాలనను, బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవలి ఉప ఎన్నికలు, పంచాయతీ పోల్స్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కూడా పాల్గొన్నారు.

## ఆరంభం అదుర్స్

గెలిచింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 301 పరుగుల టార్గెట్‌ను భారత్ 49 ఓవర్లలో ఛేదించింది. విరాట్ కోహ్లీ 94 పరుగులు చేసి సూపర్ ఫామ్ చాటుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (56), శ్రేయస్ అయ్యర్ (49) పరుగులతో రాణించారు. కివీస్ బౌలర్లలో కైల్ జెమీసన్ 3, ఆదిత్య అశోక్ 1 వికెట్ పడగొట్టారు. తాజా విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దుసుకెళ్లింది. 301 పరుగుల ఛేజింగ్‌లో భారత్‌కు మంచి ఆరంభమే లభించింది. తొలుత రోహిత్, గిల్ నెమ్మదిగా ఆడారు. అయితే రోహిత్ వేగం పెంచాడు. మూడు ఫోర్లు, రెండు సిక్స్‌లతో టచ్‌లోకి వచ్చాడు. అయితే జెమీసన్ వేసిన స్లో బాల్‌కు షాట్ ప్రయత్నంలో క్యాచౌట్‌గా వెనుదిరిగాడు. దింతో 39 రన్స్‌కు తొలి వికెట్ పోయింది. ఆ తర్వాత వచ్చిన విరాట్‌తో గిల్ భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ ఇద్దరు కివీస్‌కు మరో ఛాన్స్ ఇవ్వకుండా 20 ఓవర్లపాటు ఆడారు.

### సిరియాలోని ఐసిస్ స్థావరాలపై
## అమెరికా దాడి

ఎంతమంది చనిపోయారనే దానిపై ఇంకా క్లారిటీ లేదు.గతేడాది డిసెంబర్ 13న సిరియాలో ఐసిస్ ఉగ్రవాదులు కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ఇద్దరు అమెరికా సైనికులతో పాటు ఓ అనువాదకుడు మృతి చెందారు. ఈ ఉగ్రదాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. తమ సైనిక చర్యలో భాగంగానే ఈ దాడులు చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ప్రస్తుతం చూసుకుంటే సిరియాలో 1000 మంది అమెరికా సైనికులు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా చూసుకుంటే అమెరికా నేతృత్వంలోని దళాలు సిరియాలో ISIS అనుమానితులపై గగనతల, భూతల దాడులు చేస్తున్నాయి.. ఇరాన్‌పై దాడులకు సిద్ధమేనంటూ ట్రంప్ చెప్తుండటాన్ని ఇరాన్ తీవ్రంగా పరిగణిస్తున్నది. ఇరాన్ పార్లమెంట్‌లో సభ్యులు "డెత్ టు అమెరికా" అంటూ నినాదాలు చేశారు. దీనిపై స్పీకర్ మహ్మద్ బాఘెర్ కలిబఫ్ స్పందిస్తూ, అమెరికా సైన్యం, ఇజ్రాయెల్ తమ లక్ష్యాలుగా మారుతాయని హెచ్చరించారు. తాము అత్యంత తీవ్రంగా వ్యవహరిస్తామని ఇరాన్ ప్రజలు తెలుసుకోవాలని, అరెస్టయిన వారిని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. 'ఆక్రమిత భూభాగం' (ఇజ్రాయెల్), అమెరికన్ మిలిటరీపై ముందస్తు దాడులు జరుగుతాయన్నారు. అమెరికాలోని మానవ హక్కుల కార్యకర్తలు చెప్తున్నదాని ప్రకారం, ఇరాన్ నిరసనకారులపై కఠిన చర్యల వల్ల మృతుల సంఖ్య పెరుగుతున్నదని, సుమారు 2,600 మందిని అరెస్ట్ చేశారని తెలుస్తున్నది. నిరసనకారులపై ఇరాన్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుండటంతో అనేక మంది మరణిస్తున్నారు, వందల మంది గాయపడుతున్నారు. దీంతో రాజధాని నగరం టెహ్రాన్ సహా దేశవ్యాప్తంగా దవాఖానల్లో శవాలు ఒకదానిపై మరొకటి పడి ఉన్నాయని, రోగులతో వార్డులు కిటకిటలాడుతున్నాయని మెడికల్ వర్కర్స్ చెప్పారు. ఉత్తర ఇరాన్‌లోని రష్త్‌లో ఉన్న పోర్సినా హాస్పిటల్‌కు శుక్రవారం 70 మృతదేహాలు రావడంతో మార్చురీ నిండిపోపోయిందని తెలిపారు.

## నేనంటే భారత్‌కు వణుకు

**న్యూఢిల్లీ, జనవరి11:**

పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా డిప్యూటీ చీఫ్, పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సైఫుల్లా కసూరీ మరోసారి భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. పాకిస్థానీ సైన్యం, ఉగ్రవాదుల మధ్య ఉన్న విడదీయలేని సంబంధం ఉన్నదని తన వ్యాఖ్యల ద్వారా చూపించాడు. ఇటీవల పాకిస్థాన్‌లోని ఒక పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి కసూరీ ఇండియాపై ద్వేషాన్ని నూరిపోశాడు. "పాకిస్థాన్ సైన్యం నన్ను గౌరవంగా ఆహ్వానిస్తుంది. మరణించిన పాక్ సైనికుల అంతిమ సంస్కారాల్లో ప్రార్థనలు (నమాజ్) చేయడానికి నన్ను పిలుస్తారు. భారత్ కూడా నన్ను చూసి వణుకుతోంది" అంటూ అతడు అహంకారపూరిత వ్యాఖ్యలు చేశాడు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాల చిన్న పిల్లల మనసుల్లో చిన్నతనం నుంచే తీవ్రవాదాన్ని నింపేలా అతడు చేసిన ఈ ప్రసంగంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవడం గమనార్హం. కాగా, చాలా కాంగా పాక్ సైన్యానికి ఉగ్రవాదులతో ఎటువంటి సంబంధం లేదని ఆ దేశం అంతర్జాతీయ వేదికలపై ఎన్ని కబుర్లు చెప్పినప్పటికీ.. కసూరీ వ్యాఖ్యలతో అది అబద్ధం అని మరోసారి బట్టబయలైంది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ సైన్యం, ఉగ్రవాద సంస్థలు కుమ్మక్కయ్యాయనే విషయం స్పష్టమవుతోంది.

## గాయం శ్యాంసుందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ



**నార్కట్ పల్లి, జనవరి 11( క్విక్ టుడే న్యూస్):**

మండల కేంద్రంలోని అక్కినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయం శ్యామసుందర్ రెడ్డి తండ్రి గాయం సత్యనారాయణ రెడ్డి ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలుకు గాయమై శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, జాల సైదులు యాదవ్, పుల్లెంల అచ్చాలు, పాల్గొన్నారు.

## స్నేహబంధాలకు సాక్షిగా ఆత్మీయ సమ్మేళన



**జనగామ, జనవరి 11 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణంలోని వివర్స్ కాలనీలో ఇవాన్ డగ్లస్ హై స్కూల్ 2015బి2016 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పదేళ్ల తరువాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆలింగం చేసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించి ఉపాద్యాయుల ఆశీస్సులు తీసుకొని అంతా కలిసి సహంపక్తి బోజనాలు చేశారు. కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ జాయి డేవిడ్, హెచ్ఎం మర్రెడ్డి, మరియు ఉపాద్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు అంతా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు.

## నార్కట్ పల్లి పట్టణ ఎస్సైగా. విష్ణు ప్రమాణ స్వీకారం




**నార్కట్ పల్లి, జనవరి 11 ( క్విక్ టుడే న్యూస్):**

నార్కట్ పల్లి ఎస్సైగా పందిరి విష్ణు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై క్రాంతి కుమార్ పై పలు ఆరోపణలు రావడంతో ఆయనను జిల్లా ఎస్పీ కార్యాలయంలో అటాచ్ చేశారు. పందిరి విష్ణు హైదరాబాదు నుండి బదిలీపై నార్కట్ పల్లి ఎస్సైగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.

## టీఆర్పీ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జిట్టబోయిన నరేష్

### తెలంగాణ గడ్డపై సబ్బండ వర్గాల రాజ్యాధికారమే లక్ష్యం

**జనగామ, జనవరి 11 (క్విక్ టుడే న్యూస్):**



జనగామ జిల్లా: తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థాపించిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాపై నమ్మకంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్ గా బాధ్యతలు నాకు అప్పగించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత శ్రీ తీన్మార్ మల్లన్న కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సుదగాని హరిశంకర్ గౌడ్, మాదం రజని కుమార్ కు,ఉమ్మడి జిల్లా ఇన్చార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ మరియు జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ గార్లకు అలాగే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్ర సోషల్ మీడియా.కన్వీనర్లకు,పార్టీ ముఖ్య నాయకులకు నా ఎన్నికకు సహకరించిన మిత్రులకు అందరికి పేరు పేరు నా నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు మాట్లాడుతూ..యువతను సంఘటితం చేస్తూ , పేదలు నిరుద్యోగులు అణగారిన వర్గాల సమస్యలపై ఉద్య మాత్మకంగా పోరాడుతానని చెప్పారు. మల్లన్న అడుగుజాడలో నడుచుకుంటూ గడప గడపకు పార్టీ సందేశాన్ని తీసుకెళ్లి, తెలంగాణలో యువతను ముందుండి నడిపిస్తానని తెలిపారు

## బ్యాట్ పట్టి క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి







**జనగామ, జనవరి 11 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో గుర్రం నాగరాజు, ఏనగందుల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు స్నేహభావం, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొని ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన సూచించారుఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు

## ఉత్సవ భరితంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువులకు ఘన సన్మానం

### పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981... 82 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం.





**పాలేరు జనవరి 10 క్విక్ టుడే న్యూస్**

పాలేరు :.తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిండిప్రోలు వివిధ గ్రామాలకు చెందిన ఎస్ సి 1981.. 82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 44 వసంతాల సమ్మేళనం సందర్భంగా గురువులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర అనిర్వేచనీయమని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి శంకరయ్య,ఏ బాపూజీ రావు, ఆర్ రామాంజనేయ స్వామి, హైమావతి,ఎస్ బి జమాల్ సాబ్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బాబు తో పాటు ఇతర ప్రధాన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉన్నం శ్రీనివాసరావు రావూరి భరద్వాజ ఇంజమ్ యాకుబ్రావ్ డి శ్రీనివాస్ చామకూరి వెంకన్న గుర్రం అమ్మయ్య వడ్లమూడి వెంకన్న బి జనార్ధన్ జి అరుణ డి సుజాత ఇందిరా తదితరులు ఆనాటి మొదటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువుల సేవలను కొనియాడారు. గురువులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గర్వకారణం అని తెలిపారు ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు తరతరాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు అందరం ఒక కమిటీగా ఏర్పడి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

## జనవరి 9నుండి18వరకు జరిగే జీపు జాతలను జయప్రదం చెయ్యండి



### -చింతపల్లి బయన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు

**నార్కట్ పల్లి, జనవరి 11 ( క్విక్ టుడే న్యూస్):**

మండల కేంద్రంలో ఆదివారం చెరుకుపెద్దు లు అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతూ... సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే జీపు జాతలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత

లేబర్ కోడ్స్, వి బి జి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని, ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు అందజేస్తుందన్నారు. చివరకు ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్టబెట్టింది అని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు విద్యుత్ సంస్కరణ చట్టం విత్తన బిల్లు విబిజీ రామ్ జీ చట్టం భీమా రంగంలోని 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చిందని వారు ఆందోళన చెందారు. అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ చట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు. వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు,రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములై దశలవారీగా జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు,రైతు,కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ,కుమ్మరి శంకర్,దండు రవి ఆమనగంటి ఐలయ్య,బోల్లెద్దు సైదులు, కట్ట రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

EDITORIAL

QUICK TODAY

quicktodaynews.com

ఎడిటోరియల్

సోమవారం12 జనవరి 2026



# సంపాదకీయం

## వేసవికాలంలో వచ్చే నీటి సమస్యను అధికమించడానికి ముందస్తు చర్యలు



**నార్కట్ పల్లి, జనవరి 11 ( క్విక్ టుడే న్యూస్ ):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని చిన్న నారాయణపురం గ్రామంలో వేసవికాలంలో నీటి సమస్య ఉండడంతో ముందుగా జరగబోయే ఆలోచన దృక్పథంతో గ్రామ సర్పంచ్ మెరుగు అనిత సత్తయ్య యాదవ్, తన సొంత ఖర్చులతో జెసిబి సాయంతో పైప్ లైన్ పైప్ లైన్లు ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న నీటి సమస్యలు తీర్చడంతో ఆ గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని పారిశుధ్యం, మరియు మురుగు కాల్వ వంటి సమస్యలను గ్రామంలోని వార్డు సభ్యులకు పరిష్కరించి, పరిష్కారం చూపుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తరాల సుమలత, గ్రామ కారోబార్ చొప్పరిరవి, వార్డ్ మెంబర్స్ బొబ్బలి సైదులు, వంగూరు నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి మండల ఫోటో వీడియో గ్రాఫర్ల అధ్యక్షుని ఎన్నిక



**నార్కట్ పల్లి, జనవరి 11( క్విక్ టుడే న్యూస్):**

మండల కేంద్రంలో ఫోటో ఒ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొండలవాయి గ్రామానికి చెందిన దంతూరి సతీష్ గౌడ్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు గౌరీ దేవి నరసింహ, ప్రధాన కార్యదర్శి దుబ్బ కృష్ణ, కోశాధికారి నడికోటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కట్ట సురేష్, తాడోజు అంజి, మాజీ అధ్యక్షులు కన్నెబోయిన నరసింహ యాదవ్, చెరుకుపల్లి సూర్య, మట్టిపల్లి పరమేష్, తరాల నరసింహ, షేక్ పాషా సోమ వెంకటరెడ్డి, కొమ్మ గిరి, వెంకన్న, శ్రీను, శ్రీమాన్, యాళ్ల గంగమ్మ, శేఖర్, సతీష్, వెంపటి లింగస్వామి, ముంత వెంకన్న, నీలం శివరాం, దేవరకొండ ఉపేందర్ చిన్న, ఉపేందర్, బొడ్డుపల్లి అశోక్, చింత సైదులు, మాధగోని నరేష్ గౌడ్, వెల్లంల వెంకన్న, ఉప్పునూతల శేఖర్, బద్రి, సత్యనారాయణ, అనిల్, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంట్లకుంటలో రామస్వామి జాతర ఏర్పాట్ల పరిశీలన

**పెద్దవంగర జనవరి 11(క్విక్ టుడే న్యూస్)**

మండలంలోని గంట్లకుంట గ్రామంలో నిర్వహించనున్న ఏనాది రామస్వామి జాతర ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ పాయిలి యాకలక్ష్మి--సోమయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద వంగర ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ పోలీసు సిబ్బందితో కలిసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యూత్ లీడర్లు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లీబిడ్డల సంరక్షణకు భరోసాగా అమ్మఒడి 102 సేవలు

**ప్రతి మహిళా గర్భిణీ 102 అమ్మఒడి వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**మాత శిశు మరణాల రేటును తగ్గించడమే అమ్మఒడి ముఖ్య ఉద్దేశం.**

**జిల్లా వ్యాప్తంగా ఆరు వాహనాల ద్వారా సేవలు పరీక్షల అనంతరం సురక్షితంగా ఇంటి వద్దకు కాన్పు అనంతరం తల్లిని బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చడం.**

**జనగామ జనవరి 11 క్విక్ టుడే న్యూస్**

జనగామ జిల్లాలో గర్భిణీ మరియు బాలింత మహిళలకు జిల్లాలో ఆరు అమ్మఒడి వాహనాలు సేవలను అందిస్తున్నాయి.ప్రతినెల గర్భిణీ అయిన నుండి కాన్పు అయ్యేంతవరకు అమ్మఒడి వాహనాలు సేవలను అందించడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నాయి

**102 వాహనాలు అందించే సేవలు**

ప్రతి నెల ఇంటి నెటల్ చెక్ అప్ చేయించడం వలన సరైన సమయానికి వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందడం వలన కాన్పు అయ్యేంతవరకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా గర్భిణి మహిళలకు ప్రసవాలు అవడంలో జిల్లా వ్యాప్తంగా అమ్మఒడి వాహనాల పాత్ర చాలా బాగుంది. కాన్పు అనంతరం తల్లి బిడ్డల్ని ఇద్దరినీ క్షేమంగా ఇంటికి చేర్చడం మరియు ప్రతినెల వైద్య పరీక్షల కోసం మతా శిశువు ఆరోగ్య కేంద్రాలకు జిల్లా ఆసుపత్రులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు సబ్ సెంటర్లకు అనుసంధానంగా నిర్వహిస్తున్నారు. కాన్పు నెలవారీ టీకాలను వేయించడంలో కూడా అమ్మఒడి వాహనాల సేవలు ఉపయోగపడుతున్నాయి.జిల్లాలో ప్రతి ఒక్కరు 102 అమ్మఒడి వాహన సేవలను తరచుగా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రోజు అందుబాటులో ఉండి సేవలను అందించడంలో ముందు వరుసలో ఉంటాయి. ఆశ వర్కర్లు గర్భిణీ మహిళలకు 102 వాహనాల సేవలను వినియోగించుకోవాలని ప్రతి గర్భిణ మహిళలకు తెలియజేయాలని కూడా వివరించడం జరుగుతుంది. ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క డేటాను తీసుకొని వాళ్లకు ముందస్తుగా ఫాలోఅప్ చేసి ఉన్నట్టు వాహనాలలో సేవలు అందేలా చూస్తున్నారు. దీనివలన కొంతమంది మహిళలకు రక్తహీనత తక్కువగా ఉండడం మరియు శిశువు యొక్క కదలికలు గర్భంలో ఎలా ఉన్నాయని తెలుసుకునే వీలుగా అవకాశాలు ఉంటాయి. కాబట్టి 102 వాహనాలు క్రమం తప్పకుండా చెకప్లకు వచ్చే విధంగా చూస్తున్నారు దీని వలన శిశు మరణాల రేటు తగ్గడం జరుగుతుంది. దీనిని ప్రతి పట్టణ మరియు పల్లె ప్రజలు తిట్టే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాము



ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు

జనగామ జిల్లా 102 వాహనాల సేవల అధికారి ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం.

ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి.. కావున అమ్మఒడి 102 సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరుగుతాయని తెలియజేశారు.



గర్భిణీ మహిళలకు సౌకర్యవంతంగా ఉంటుంది..

102 జనగామ జిల్లా ఇంచార్జ్ రాము

102 అమ్మ ఒడి వాహనాలు రావడం వలన గర్భిణీ మహిళలకు సౌకర్యవంతంగా ఉంటుంది. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ కాన్పులు కావడానికి అవగాహన కూడా కలుగుతుంది







గర్భిణీ మహిళలకు సరైన సమయంలో వైద్య సేవలు

102 వాహన కెప్టెన్ పెసరు కృష్ణ,సాయి కుమార్,

గర్భిణీ మహిళల పట్ల సేవలు అందించడంలో ముందు వరుసలో ఉంటాం.గర్భిణీ మహిళలకు సరైన సమయంలో 102 వాహనాలలో తరలించడం చాలా సౌకర్యవంతంగా ఉంటుంది

# దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షుడిగా దయ్యాల మహేష్ ఎన్నిక

**శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**

**బోడుప్పల్,జనవరి 11 (క్విక్ టుడే న్యూస్):**

బోడుప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్ష ఎలక్షన్లు 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జెన్న రాజు, ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులుగా ముగ్గురు పోటీ పడగా దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 కాలనీవాసులందరూ దయ్యాల మహేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దయ్యాల మహేష్, మాట్లాడుతూ.. నన్ను నమ్మి కాలనీవాసులు ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. నన్ను గెలిపించిన ప్రజలకు ప్రాతినిథ్యం కాలనివాసుతో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను అధికారులకు పెద్దల దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, నువ్వు కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ యాదవ్, మాట్లాడుతూ.. ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో సంప్రదించి మీ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా పనిచేస్తానని, కాలనీ వాసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మాజీ అధ్యక్షులు దుంపెల్లి భగవంతులు, ధర్మయ్య, తొంట నరసమ్మ, మాల్ద కృష్ణ , బండ బీరయ్య,



జోగు మల్లయ్య ,సిద్ది లింగం, బొమ్మరి మధు, బండ సైదులు, జోగు సుధాకర్, స్థానిక శశి కుమార్ ,నక్క సోమయ్య, దేవరాజు, అంజయ్య, సత్తి నరసింహ, శ్రీశైలం , బడికె రవి, జోగు భాస్కర్ , మహంకాళి, వాసర్ యాదగిరి, యాకన్న , బీరప్ప, తుప్పతి ఐలయ్య , చిర్రకుమార్, కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాయిస్ టుడే దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన మేడిపల్లి సీఐ గోవిందడ్డి

**మేడిపల్లి, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):**

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఆదివారం సీఐ ఆర్.గోవింద్ రెడ్డి,చేతుల మీదుగా వాయిస్ టుడే 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మేడిపల్లి మండలం వాయిస్ టుడే రిపోర్టర్ సొల్లేటి రఘు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ ఆర్.గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని బడుగు, బలహీన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సంస్థలకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వాయిస్ టుడే సంస్థ ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు క్విక్ టుడే ఎడిటర్ జిల్లాల బుచ్చిరెడ్డి, కొండపర్తి నాగభూషణ చారి, రాజాపేట నవీన్ చారి, జీఎం.కిషోర్, మేడోజు రామ బ్రహ్మం పాల్గొన్నారు.



## జనగామ అమ్మ క్యాంటీన్



**జనగామ, జనవరి 11 (క్విక్ టుడే న్యూస్):**

బొక్కల అన్నపూర్ణ మానవతా దృక్పథంతో జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు

ఈ సందర్భంగా జనగామ అమ్మ మ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు మహా అన్న సమర్పణ చేసిన బొక్కల అన్నపూర్ణ కి అమ్మ ఫౌండేషన్ టీం ధన్యవాదాలు తెలియజేశారు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆగిన తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లి రోజు సందర్భంగా సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారుఈ సేవా కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి,మద్దెల కార్తీక్, బింగి నర్సింహులు,మహమ్మద్ అఫ్రోజ్,మహమ్మద్ యాకుబ్,నల్ల వంశీ,కొయ్యడ నాని,గునిగంటి శివ,దినేష్,మరియు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బండి మల్లికార్జున పుట్టిన రోజు వేడుకలు



**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ), జనవరి 11, (క్విక్ టుడే న్యూస్) :**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బండి మల్లికార్జున పుట్టినరోజు వేడుకలను మలకవేముల క్రాస్ లో ఆది వారం స్నేహితులు, గ్రామ స్తులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక బస్ షెల్టర్ సమీపంలో కేక్ కోసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోలేటి ఆదినారాయణ రెడ్డి, సన్నిపిరాళ్ల సాయినాథ్ బాబు, రవీంద్ర నాయక్, మాదాసు గంగాద్రి, బండి ఉదయ్ కుమార్, గుత్తా కార్తీక్ నాయుడు, బాబ్జాన్, కొత్తపల్లి వేమన్న, ముసుగు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అనంత షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోస్టర్ల ఆవిష్కరణ




**అనంతపురం, జనవరి 11, (క్విక్ టుడే న్యూస్) :**

అనంతపురం ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న " 8 వ అనంత షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ " పోస్టర్లను ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుండి 31 వరకు ఫిల్మ్ ఫెస్టివల్ జరుగుతుందని, ఏఐ టూల్స్ ఉపయోగించి సినిమా తీసే విధానం పై శిక్షణ కూడా ఉంటుందని చెప్పారు. మరిన్ని వివరాలకు అనంతపురం ఫిల్మ్ సొసైటీ వారిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు రషీద్, ఆదిశేషయ్య పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న పోరాటం స్ఫూర్తిదాయకం

### - టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి తుమ్మల మనోహర్

**శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ జనవరి 11, (క్విక్ టుడే న్యూస్) :**

స్వతంత్ర యోధుడు వడ్డే ఓబన్న పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకని టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి తుమ్మల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం స్వతంత్ర యోధుడు వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుమ్మల మనోహర్, తహసీల్దార్ నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న త్యాగాలు, ధైర్య పరాక్రమాలు, త్యాగనిరతి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం మండల అధ్యక్షులు రామాంజి, మల్లెల నారాయణస్వామి, మనోహర్, ప్రభాకర్, సీనా, మల్లయ్య, బాలచంద్ర, రాజు, రమేష్, రంగనాయకులు, వీఆర్వో వీరయ్య, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# దుగ్యాల సేవలు చిరస్మరణీయం

**తొర్రూరు జనవరి 11(క్విక్ టుడే న్యూస్)**

మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు.మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు వర్ధంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ బీఏఎంఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని, తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పిఎసిఎస్ చైర్మన్ గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు. 2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి)శాసనసభ్యుడిగా 13 రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడన్నారు. పాత చెన్నూరు, ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు.తొర్రూరు ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ సివిల్ కోర్టు,గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు.ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని



తెలిపారు.దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుగ్యాల అభిమానులు మిట్టకోల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, తాళ్ల పెళ్లి బిక్షపతి గౌడ్, మంగళపల్లి యాకయ్య, కృష్ణ, రాజు, సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పేరు మార్పు పేదల కడుపు కొట్టేందుకే

### - కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ నాయకుల ధ్వజం

**శ్రీ సత్యసాయి జిల్లా, జనవరి 11, (క్విక్ టుడే న్యూస్) :**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి దాని స్థానంలో మరొక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం కేవలం పేదల కడుపు కొట్టేందుకేనని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. పుట్టపర్తి నందు ఏఐసీసీ మరియు ఏపీ పీసీసీ ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా డీసీసీ అధ్యక్షులు కేఎస్ శాన్వాజ్ అధ్యక్షతన ఆదివారం ఉపాధిహామీ పేరు మార్పుపై నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశాభివృద్ధిని గాలికి వదలి కేవలం పథకాలు, ఊర్ల పేర్ల మార్పుపైనే దృష్టి పెట్టిందన్నారు. పేదలు పస్తు ఉండకుండా ఉపాధి దక్కాలనే ఉద్దేశ్యంతో గతంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా పేరు మార్చి పేదల కడుపు కొడుతోందని విమర్శించారు. ఈ పథకానికి పేరుమార్పును వెంటనే ఉపసంహరించుకుని ప్రలకు ఉపయోగపడే కార్యక్రమాలను ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పీసీసీ ఉపాధ్యక్షులు కోటా సత్యమయ్య, పుట్టపర్తి ఇంచార్జ్ మధుసూదన్



రెడ్డి, పీసీసీ డెలిగేట్ నిసార్అహమ్మద్ , ఓబీసీ జిల్లా అధ్యక్షులు ధరణి ,నజీర్ , కేకేసీ జిల్లా అధ్యక్షులు కాటమయ్య ,యూత్ కాంగ్రెస్ అనిల్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరు గొప్ప... వూరు దిబ్బ

### నీ గొప్పలు అందరికీ తెలుసు .. మేలుకోరే వారికి కీడుచేసే తత్వం నీది.

### దొబ్బల వెంకటప్పయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..

**పినపాక ఆర్ సీ జనవరి11, (క్విక్ టు డే న్యూస్).**

పెరుగొప్ప విరుదిబ్బ అన్నట్లుగా ఉంది నీ ప్రచారం, ముఖం సూటిగా మాట్లాడలేని నీవు ఒకరితో మాట్లాడిస్తూ నీకునీ వే గొప్పలు చెప్పించుకుంటున్నావని మణుగూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య ఆదివారం ఒక ప్రకటనలో తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మూసుగు లో ఉంటే పదవులు,డబ్బులు దొరుకుతాయని ఎవరిని లెక్కచేయకుండా అందరినీ ఇష్టా రీతిగా నిందిస్తూ, నేనే మొనగాడినని విర్రవీగుతున్నావని అన్నారు.కుల సంఘానికి నేను నాయకుడినని, తెలుగుదేశం పార్టీ నా గుప్పిట్లో ఉంది అని అబద్ధాల ప్రచారాలు చేస్తూ కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీతో అక్రమ పొత్తు పెట్టుకొని, స్థానిక ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా కొత్తగా ప్యానల్ తయారుచేసి స్వతహాగా ప్రచారాలు నిర్వహించి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క వార్డును కూడా గెలిపించుకోలేని అసమర్థుడవు, అప్పుడేనువ్వేంటో నీ గ్యాంగ్ పనితనం ఏంటో ప్రజలకు అర్థమయిందని ఎద్దేవా చేశారు.అమాయకపు గిరిజన యువతిని గెలిపిస్తానని మోసం చేసి లక్షల రూపాయలు తీసుకొని ఎంజాయ్ చేసినావని, నిజంగా నువ్వు గొప్పవాడివి, నిజాయితీపరుడు వే అయితే తీసుకున్న లక్షల రూపాయలు తిరిగి ఆ యువతి కి ఇచ్చేయ్యాలి అని సవాల్ విసిరారు.అలాగే కుటుంబాల మధ్య చిచ్చు పెడుతూ అబద్ధపు మాయ మాటలతో, కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు సంపాదిస్తు,పెద్ద పెద్ద నాయకులను సైతం మోసం చేస్తూ పబ్బం గడుపుకొనే విధానం నీది. తుమ్మల నాగేశ్వరరావు సాంగత్యంలో ఆయనని అన్ని విధాల వాడుకొని పదవి



ఇవ్వలేదని పచ్చి బూతులు మాట్లాడిన నువ్వు, నామ నాగేశ్వరరావు వద్దకు, నా ద్వారా చేరినా నిన్ను టిడిపి జిల్లా అధ్యక్షులు చేస్తే, ఆయనకు వ్యతిరేకంగా గ్రూపులు తయారు చేసి పార్టీని భ్రష్టు పట్టించి, నామకి పంగనామాలు పెట్టిన చరిత్ర నీది, బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వద్దకు చేరి పదవి కోసం కాళ్ళ బేరానికి వెళ్లి పదవి ఇవ్వలేదని ఆయనని నిందించి విఫలమైతివి,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కి కూడా పంగనామాలు పెడుతివి,ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని అన్ని మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో అందరూ సమిష్టిగా కష్టపడి మొన్న జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకుంటే, నేనే గెలిపించినానని విర్ర వీగుతున్నావు. పాయం గెలిచిన దగ్గర నుండి వారిని ప్రతిరోజూ నిందిస్తూ, బూతులు మాట్లాడుతూ ఆయనని కించపరిచే విధంగాగ్రూపులు కట్టిమాట్లాడుతున్నావని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు.

సభ్యత సంస్కారం లేని నీవు ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పంచన చేరి పైరవీలు చేసుకుంటూ అధికారులను బెదిరిస్తూ పదవుల కోసం పాకులాడుతున్నావు అని అన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునేది ఎవరో త్వరలో మంత్రి కి కూడా అర్థమవుతుంది.నీవు నీ ద్వారా కౌంటర్ ఇచ్చే వారికి మేము ఇక స్పందించవలసిన అవసరం లేదు.నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం, ఇప్పటికైనా నేల విడిచి సాము చేయకు, భూమి మీదకు రా" భ్రమలు" వదులుకో అని హితోపదేశం చేశారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### సంస్కృతి సంప్రదాయాలపై మక్కువ పెంచుకోవాలి.

### వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వర రావు.

**పినపాక ఆర్ సీ జనవరి11, (క్విక్ టు డే న్యూస్).**

క్రమ క్రమంగా మారుతున్న ఆధునిక కాలంలో అందరూ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన లోపిస్తోందని, మక్కువ, అవగాహన పెంచుకుంటూ... వాటిని నేటి తరంతో కొనసాగించాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్






దోసపాటి వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం మణుగూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ అధ్యక్షతన మాంటిసోరి సత్యభాస్కర స్కూల్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆర్యవైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ , బీ టి పి ఎస్ సీనియర్ కెమిస్ట్ రమా , దోసపాటి రోజా, భోగినేని వరలక్ష్మి లు వ్యవహరించగా, ఈ సందర్భంగా ప్రథమ విజేత బీ. అనిత (ఆదర్శ్ నగర్), ద్వితీయ యాకలక్ష్మి (పీవీ కాలనీ), తృతీయ అనిత( మణుగూరు కుమ్మరి బజార్) లకు, పాల్గొన్న వారికి కన్సోలేషనులను దోసపాటి వెంకటేశ్వరరావు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కే. గౌరీ శంకర్, సెక్రటరీ కిషోర్, ట్రెజరర్ సూర్యనారాయణ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో- ఆర్డినేటర్స్ కడవెండి విశ్వనాథ గుప్తా, బండారు నరసింహారావు, చిత్తలూరి రమేష్ బాబు, వాసవి క్లబ్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ దింటకుర్తి బ్రహ్మయ్య, క్లబ్స్ జిల్లా అవేర్నెస్ ప్రోగ్రాం ఇంచార్జ్ చిట్టూరి శేషు కుమార్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మణుగూరు దోసపాటి నాగేశ్వరరావు , చిట్టూరి నాగరత్న మణి , కే స్వరాజ్యం , డాక్టర్ ఎంబిబిఎస్ ఎండి గైనకాలజిస్ట్ దోసపాటి మనీషా తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం12 జనవరి 2026 quicktodaynews.com


## ముగ్గుల పోటీలకు ప్రత్యేక అతిథిగా హాజరైన సింగిరెడ్డి పద్మారెడ్డి



**పీర్జాదిగూడ, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):**
గ్రేటర్ హైదరాబాద్ పీర్జాదిగూడ సర్కిల్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పాల్గొన్న బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ శ్రీ సింగిరెడ్డి పద్మా రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆయనతోపాటు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

## దేవేందర్ నగర్ కాలనీ ఎన్నిక చెల్లదు

**కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్**


**బోడుప్పల్, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):**



ఒక వర్గం తన ఇష్టానుసారం కాలనీ ప్రధాన కార్యదర్శికి ఎలాంటి సమాచారం లేకుండా కాలనీ ఎన్నికలకు వెళ్ళడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఈ ఎన్నిక చెల్లదని దేవేందర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ స్పష్టం చేశారు.బోడుప్పల్ సర్కిల్ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా జరిగిన ఈ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరైన నోటీసులు ఇవ్వకపోవడం వంటి లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలు ప్రజల ప్రజ్ఞాపరమైన ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారుతాయని, అందుకే ఈ ఎన్నికలు చట్టబద్ధం కాదని ఆయన నొక్కి చెప్పారు.

## లింగాలగణపురం మండలం ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా గుగ్గిళ్ళ శ్రీకాంత్ నియామకం

**జనగామ, జనవరి 11 (క్విక్ టుడే న్యూస్):**
లింగాలగణపురం మండలం వడిచర్ల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గుగ్గిళ్ళ శ్రీకాంత్ ను లింగాలగణపురం మండలం ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ఉపసర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ శ్రీకాంత్ కి నియామక పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఉపసర్పంచ్లకు భంగం కలిగే విధంగా ఏ సమస్య ఎదురైనా ఫోరం తరపున పోరాడే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉపసర్పంచ్ల హక్కులు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు శ్రీకాంత్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన మండలం ఉపసర్పంచ్లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా, నిబద్ధతతో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపసర్పంచ్లు, ఫోరం నాయకులు పాల్గొన్నారు.



## ఆర్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్, తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులువిజేతలకు జ్ఞాపికలతో పాటు నగదు పురస్కారం అందజేసిన**



**తుంగతుర్తి రవిపీర్జాదిగూడ, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):**
గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, బుక్య సుమన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని, సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిబింబించే విధంగా, కాంగ్రెస్ పార్టీ యొక్క సంక్షేమ పథకాలను వివరిస్తూ మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ 2 రోజులు ముందుగానే వచ్చిందా! అనే అంతలా గొబ్బెమ్మలతో నిండిన రంగవల్లులు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా



ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు, మన సంస్కృతిని కాపాడుతూ, సమాజంలో ఐక్యతను, మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయని, ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తుంగతుర్తి రవి చలివేంద్రాల ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాల వంటి సేవా కార్యక్రమాలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో సుమారు 300 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా ముగ్గులు వేసిన వారికి యామిని ప్రథమ బహుమతి 12000 విష్ణుపురి కాలనీ,మౌనిక ద్వితీయ బహుమతి 6000, సబిత తృతీయ బహుమతి 3000, జ్ఞాపికలతో పాటు నగదు బహుమతిని కూడా అందించారు. అదేవిధంగా పోటీలలో పాల్గొన్న మహిళలు అందరిని సన్మానించి జ్ఞాపికలను మరియు మలబార్ గోల్డ్ ఒడైమండ్స్ వారు కూడా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యక్రమం విజయవంతం కావడంలో కృషిచేసిన పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జంగాచారి,సురేందర్ రెడ్డి,బండి శ్రీరాములు, రమేష్,నగేష్,చంద్రిక పవన్ గౌడ్, మజర్,కాటపాక కుమార్,సునీల్,సవిత, రవళి,సాయి,ఉమేష్, వెంకటేశ్ గౌడ్,శరత్ గౌడ్,మహిళా నాయకులు అరుణ,అంజమ్మ మరియు వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీల ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.





## పీర్జాదిగూడలో అంబరాన్ని తాకిన సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- ముగ్గులను సందర్శించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**- విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**


**పీర్జాదిగూడ, జనవరి11 (క్విక్ టుడే న్యూస్):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జీహెచ్ ఎంసీ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడలో బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వఅబశ్రీశ్రీహించారు. రంగురంగుల ముగ్గులతో ప్రాంతం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ ముగ్గుల పోటీలను మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సందర్శించి పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూౌ
సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు.

**- మొదటి బహుమతి రూ.10,000 నగదు -- ఆనంత లక్ష్మీ, ప్రసన్న**

**- రెండవ బహుమతి రూ.6,000 నగదు - - సంధ్య, సరిత**

**- మూడవ బహుమతి రూ.3,000 నగదు -- జి. లక్ష్మీ, నిహారిక**

ఈ బహుమతులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతులమీదుగా విజేతలు అందుకున్నారు. అలాగే 10 మందికి ?1,000/- కన్సలేషన్ బహుమతులు, మరో 20 మందికి ×ుజ సంస్థ ద్వారా ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇలాంటి అవకాశం కల్పించిన నాయకులకు, నిర్వాహకులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాదవి, రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, అలాగే శ్యామల సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, ఆంజనేయులు, బాలరాజు, జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునుకుంట్ల కిరణ్ గౌడ్,పాశం నరేందర్ రెడ్డి,





రాజశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, అశోక్, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, బుల్లెట్ శంకర్, ఉపేందర్, వరికల శ్రీనివాస్, కిరణ్ నాయక్, జిలాని పాషా, పింగళి జోగిరెడ్డి, అమర్ పటేల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

CINEMA

QUICK TODAY
quicktodaynews.com

సోమవారం 12 జనవరి 2026





## నవ్వులు పూయించిన నారీనారీ నడుమ మురారీ ట్రైలర్

రామ్ అబ్బరాజు దర్శకత్వంలో యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న కొత్త చిత్రం 'నారీ నారీ నడుమ మురారీ' ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఫీల్–గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పంచుతోంది. పాత ప్రేమ కథ తన ప్రస్తుత వైవాహిక జీవితాన్ని నాశనం చేయకుండా ఓ యువకుడు పడే పాట్లను సరదాగా చూపించారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం జనవరి 14న థియేటర్లలోకి రానుంది. ట్రైలర్‌ను పరిశీలిస్తే, కథానాయకుడు గౌతమ్ (శర్వానంద్) పాత్రను పరిచయం చేశారు. ఇంజినీరింగ్ చదివి ఆర్కిటెక్ట్‌గా ఎందుకు పనిచేస్తున్నావని కాబోయే మామ అడిగిన ప్రశ్నకు, "నేను మాత్రమే కాదు, బీటెక్ చదివిన ఏ అబ్బాయి కూడా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేడు" అని చెప్పే డైలాగ్ యువతను ఆకట్టుకుంటోంది. నిత్య (సాక్షి వైద్య)తో పెళ్లైన తర్వాత, గౌతమ్ జీవితంలోకి అతని మాజీ ప్రియురాలు (సంయుక్త) తిరిగి వస్తుంది. తమ పాత కథ గురించి భార్యకు చెప్పాలని ఆమె పట్టుబట్టడంతో వచ్చే సమస్యల చుట్టూ సినిమా తిరుగుతుందని స్పష్టమవుతోంది. ఈ సినిమా జనవరి 14న సాయంత్రం 5:49 గంటల నుంచి షోలు ప్రారంభమవుతాయని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఉదయం షోలతో ప్రారంభమయ్యే సినిమాలకు భిన్నంగా, సాయంత్రం షోను ఎంచుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సంక్రాంతికి శర్వానంద్‌కు మంచి సెంటిమెంట్ ఉంది. గతంలో ఆయన నటించిన 'శతమానం భవతి', 'ఎక్స్‌ప్రెస్ రాజా' చిత్రాలు ఇదే తేదీన విడుదలై ఘన విజయం సాధించాయి.




## నిమిషాల్లోనే హౌస్‌ఫుల్
### 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా హవా

మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా హవా మొదలైంది. సోమవారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ ఆదివారం ప్రారంభం కాగా, అభిమానుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. బుకింగ్స్ తెరిచిన నిమిషాల్లోనే హైదరాబాద్, వైజాగ్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లోని థియేటర్లలో 'హౌస్‌ఫుల్' బోర్డులు దర్శనమిచ్చాయి. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అభిమానుల కోరిక మేరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పెషల్ ప్రీమియర్ షోలకు అనుమతినిచ్చాయి. ఆదివారం రాత్రి 8 గంటల నుంచే ఈ ప్రత్యేక ప్రదర్శనలు ప్రారంభం అయ్యాయి. ఈ స్పెషల్ ప్రీమియర్ షోల కోసం టికెట్ ధరలను కూడా ఖరారు చేశారు. తెలంగాణలో టికెట్ ధర రూ.600గా నిర్ణయించగా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.500గా అందుబాటులో ఉంచారు. భారీ తారాగణం, పండుగ సీజన్ కావడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## వెండితెరపై చూస్తేనే మజా

రవితేజ హీరోగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా సంక్రాంతి సందర్భంగా ఈనెల 13న విడుదలవుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన డింపుల్ హయతీ తన అనుభవాలను మీడియాతో పంచుకుంది. ఈ సినిమాలో 'ఎవరూ ఊహించని ఒక సర్ప్రైజ్ ఎలిమెంట్ ఉంది. అది వెండితెరపై చూస్తేనే మజా వస్తుంది. రవితేజతో నాకు ఇది రెండో చిత్రం, బాలామణి అనే పాత్రను కిశోర్ నా కోసం డిజైన్ చేశారు. ఈ సినిమా కథ ప్రతి కుటుంబానికి కనెక్ట్ అవుతుంది. ప్రస్తుతం రిలేషన్షిప్‌లో ఉండే గొడవలు, ఎమోషన్స్ ను దర్శకుడు ఇందులో అద్భుతంగా చూపించారు. స్పెయిన్‌లో షూట్ చేసిన పాటలు, సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయి' అని చెప్పారు. కాగా ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com